నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి

- జిల్లా కేంద్రానికి చేరుకున్న టీచర్స్ ఎన్నికల పరిశీలకుడు మహేశ్ దత్ ఎక్కా
- నోడల్ అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష

మాట్లాడుతున్న టీచర్స్ ఎన్నికల పరిశీలకుడు మహేశ్‌దత్ ఎక్కా

కౌడిపల్లిలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్ బెనహర్ మహేశ్ దత్ ఎక్క

మెదక్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీచర్స్ ఎన్నికల పరిశీలకుడు మహేశ్ దత్ ఎక్కా నోడల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్షించారు. ఈ నెల 27న నిర్వహించే మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేశ్, నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకుడు మాట్లాడుతూ నోడల్ అధికారులు ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఆర్డీవోలు, తహసీల్దార్ల పర్యవేక్షణ అవసరమన్నారు. ఓటర్ స్లిప్పులు వంద శాతం పంపిణీ చేయాలని, పోలింగ్ అధికారులు ర్యాండమైజేషన్ పద్ధతిలో సిబ్బందికి కేటాయించాలన్నారు. బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటు వేయించాలన్నారు. నోటా ఉండదన్నారు. పోలింగ్ అధికారులుగా రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఉంటారన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు సకాలంలో చేరుకోవాలని, ప్రతిఒక్కరూ కలెక్టర్ సమకూర్చిన పోలీస్ ఎస్కార్ట్ జోనల్ ఆఫీసర్ స్థాయి వారితో వాహనంలోనే వెళ్లాలని సూచించారు. ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ టీచర్స్ ఎన్నికల విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలు–21 ఉండగా, 1347 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. ఈ నెల 11న పీవోస్, ఏపీవోస్ ట్రైనింగ్ నిర్వహించుకున్నామని, 21న రెండో విడతగా ట్రైనింగ్ పూర్తయ్యిందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్స్‌గా 22 మందిని నియమించుకున్నామని, వీరికి ఈ నెల 24న శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. పటిష్ట భద్రత కల్పిస్తూ ఎన్నికల నిర్వహణకు సహకరిస్తున్నామని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సమస్యాత్మక కేంద్రాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. మీక్షలో అదనపు కలెక్టర్ నగేశ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో పీడీ శ్రీనివాసరావు, డీపీవో యాదయ్య పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ను పరిశీలించిన అబ్జర్వర్

నర్సాపూర్, ఫిబ్రవరి 19: నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, కౌడిపల్లిలోని జడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ మహేశ్ దత్ ఎక్క పరిశీలించారు. ఆయనతో వెంట ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ జాన్‌రెడ్డి, ఆర్ఐ ఫైజల్ ఉన్నారు.

కేంద్రీయ విద్యాలయం కోసం స్థల పరిశీలన

కేంద్రీయ విద్యాలయం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హవేళీఘనపూర్‌లో మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ సింధు రేణుకతో కలిసి కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి ఐదెకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. హవేళీఘనపూర్‌లో కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రక్రియ జరుగుతున్నదన్నారు. కలెక్టర్ వెంట మెదక్ ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ సింధూరేణుక ఉన్నారు.

అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలి

మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 19: మార్చి 8వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించాలని జిల్లా జడ్జి లక్ష్మీశారద తెలిపారు. బుధవారం జిల్లా న్యాయస్థానాల సముదాయంలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించేలా న్యాయవాదులు సహకరించాలని జడ్జి తెలిపారు.

జిజ్ఞాస పోటీల్లో నర్సాపూర్ డిగ్రీ కళాశాల సత్తా

విద్యార్థులు, అధ్యాపకులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

నర్సాపూర్, ఫిబ్రవరి 19: ఇటీవల కళాశాల విద్యా కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిజ్ఞాస పోటీల్లో నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సత్తాచాటింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి జంతుశాస్త్రం, చరిత్ర, ఆంగ్ల సబ్జెక్టులకు సంబంధించిన అధ్యయన ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయన్నారు. జంతుశాస్త్రానికి సంబంధించి నర్సాపూర్ ఫారెస్ట్ అర్బన్ పార్కులో సీతాకోకచిలుకల వైవిధ్యం, చరిత్రకు సంబంధించి నర్సాపూర్ ప్రాంతీయ గిరిజన మహిళల సామాజిక సాంస్కృతిక మార్పు, ఆంగ్లానికి సంబంధించి భాష నేర్చుకోవడంలో విద్యార్థులు ప్రదర్శించే ఆందోళన గురించి అధ్యయనం ప్రాజెక్టులు ఎంపికయ్యాయన్నారు. ఈ ప్రాజెక్ట్స్ అధ్యాపకులు, విద్యార్థులను ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 19: మెదక్ పట్టణంలోని నాలుగు సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు, మెదక్ పట్టణ, రూరల్ ఏఈలు నవీన్, రాజ్‌కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. మెదక్‌లోని పిల్లికోటాల్, ఎన్‌ఎస్‌ఎఫ్, ర్యాలమడుగు, రాజ్‌పల్లి సబ్‌స్టేషన్లలో పనులు చేపట్టుతున్న నేపథ్యంలో ఆ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, తండాల్లో గురువారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మత్స్యకారులకు చిక్కిన కొండచిలువ

రాయిలాపూర్ చెరువులో చిక్కిన కొండచిలువ

రామాయంపేట, ఫిబ్రవరి 19: మండలంలోని రాయిలాపూర్‌లో మత్స్యకారుల వలలో బుధవారం పెద్ద కొండ చిలువ చిక్కింది. ఎప్పటిలాగే మత్స్యకారులు మంగళవారం పెద్ద చెరువులో చేపల కోసం వలలు వేశారు. బుధవారం రామాయంపేట మార్కెట్ ఉండడంతో చెరువులో నుంచి వలలు తీసే క్రమంలో కొండ చిలువ చిక్కింది. దీంతో భయందోళనల కుగురయ్యారు. వలలో చిక్కడంతో కొండ చిలువకు మృత్యువాత పడింది. దీన్ని మత్స్యకారులు గుంతతీసి పాతిపెట్టారు.

మహిళ అదృశ్యం

వెల్దుర్తి, ఫిబ్రవరి 19: భర్తతో గొడవపడిన మహిళ ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఘటన ఉప్పులింగాపూర్ తండాలో చోటుచేసుకున్నది. వెల్దుర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన కెతావత్ రవి భార్య కెతావత్ లక్ష్మి ఈ నెల 18న భర్త రవితో గొడవ పడింది. పిల్లలు చదివే స్కూల్‌కు వెళ్తున్నా అని చెప్పి వెల్దుర్తి నుంచి నర్సాపూర్‌కు బస్సులో వెళ్లింది. రాత్రయినా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో రవి వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చీకోడు పాఠశాలలో స్వయం పరిపాలన

చీకోడ్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

పాపన్నపేట, ఫిబ్రవరి 19: చీకోడ్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. డీఆవోగా మహేశ్, ఎంఈవోగా రుత్విక్ రాజ, హెచ్ఎంగా నందిని వ్యవహరించారు. ఉపాధ్యాయులు కిషన్, అంజనాచారి, ఆనందం, పద్మ, మౌనిక, నవీన్ పరిశీలించారు

డబ్బా తొలిగింపు

డబ్బా తొలిగించిన ప్రైవేటు వ్యక్తులు

ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన డబ్బా (ఫైల్)

మెదక్‌రూరల్, ఫిబ్రవరి 19: మెదక్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని ఖాళీ స్థలంలో కబ్జా శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఎంపీడీవో, అధికారులు స్పందించారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులు పాగా వేసినా పట్టించుకునే నాథుడు కరువయ్యారు అనే కథనానికి ఎంపీడీవో రఘు, సంబంధించిన అధికారులు స్పందించి, అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాను తొలిగించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

చిలిపిచెడ్, ఫిబ్రవరి 19: నర్సాపూర్ నియోజకవర్గం ప్రజల కోసం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఎంతో చేస్తున్నారని మాజీ ఎంపీటీసీ మల్లయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం అజ్జమర్రి గ్రామానికి చెందిన కూని దశరథ రూ.22,500, మంజులకు రూ.13,500, సుశీలకు రూ.50 వేలు, వడ్ల రజితకు రూ.9 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పోచయ్య, నాయకులు వీరాస్వామి, బాల్‌రాజు, శ్రీశైలం, యాదయ్య గ్రామస్తులు ఉన్నారు.

బాలికా విద్యతో సమాజాభివృద్ధి

చిలిపిచెడ్, ఫిబ్రవరి 19: బాలికా విద్యతో సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని అంగన్‌వాడీ టీచర్లు శశికళ, యాదమ్మ అన్నారు. బుధవారం చండూర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, మిషన్ శక్తి శాఖల సమన్వయంతో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.

బైక్‌పై కుంభమేళాకు..

నిజాంపేట, ఫిబ్రవరి 19: నిజాంపేటకు చెందిన యువకుడు బజారు చందుగౌడ్ తన ద్విచక్ర వాహనంపై కుంభమేళాకు బుధవారం బయలు దేరాడు. దాదాపు 1060 కిలోమీటర్ల దూరం స్నేహితుడితో ప్రయాణం చేయనున్నాడు.

గౌతాపూర్‌లో బట్టెమ్మ తల్లికి బోనాలు

చిలిపిచెడ్, ఫిబ్రవరి 19: గౌతాపూర్‌లో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బట్టెమ్మ తల్లి వార్షికోత్సవాల సందర్భంగా బుధవారం బోనాలను గ్రామంలో వీధుల గుండా పోతరాజుల విన్యాసాలతో ఊరేగించారు. నర్సాపూర్ నియోజక వర్గం కుమ్మరి సంఘం అధ్యక్షుడు శంకరయ్య, సభ్యులు శ్యామ్, బాల్‌రాజ్, రామకృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరి కోత సమయంలో జాగ్రత్తలు పాటించాలి

కౌడిపల్లి, ఫిబ్రవరి19: రైతులు వరికోతల సమయంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ అన్నారు. బుధవారం కౌడిపల్లి రైతువేదికలో ఏడీఏ పుణ్యవతి, ఏవో స్వప్న మండల రైతులకు జాగ్రత్తలపై కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓలు సౌజన్య, సాహితి, సృజన, రతి పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

పీఏసీఎస్ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న సిబ్బంది

మెదక్, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): మెదక్ సొసైటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, జిల్లాలోనే ఆదర్శంగా నిలిపామని పీఏసీఎస్ చైర్మన్ చిలుముల హన్మంతరెడ్డి తెలిపారు. ఈ నెల 14తో పాలకవర్గం బాధ్యతలు ముగిశాయి. దీంతో ప్రభుత్వం పాలకవర్గాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. బుధవారం మెదక్‌లోని సొసైటీలో పాలకవర్గాన్ని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు క్రాప్‌లోన్లు, ఎల్‌టీ, ఇతర రుణాలను సకాలంలో అందించామన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూర్యతేజ, డైరెక్టర్లు గందె రాములు, నారాయణరెడ్డి, పెంజర్ల గట్టయ్య, విజయ్, పెంటయ్య, మన్నె బాలమ్మ, పద్మ సత్యవర్ధన్‌రావు, పెద్దరాంరెడ్డి, సిద్ధిరాంరెడ్డి, లంబాడీ శంకర్, పీఏసీఎస్ సెక్రటరీలు సాయి, పెంటయ్య, సంతోష్, గోపాల్, సిబ్బంది కిష్టయ్య, శ్రీకాంత్, శ్రీనాథ్, నరేశ్, రాకేశ్, మహేందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

- మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నిజాంపేట, ఫిబ్రవరి 19: రాంపూర్‌కు చెందిన కమ్మరి సదానందం(63) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మృతుడి అంత్యక్రియలకు రూ.5 వేల ఆర్థిక సాయాన్ని మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు గౌస్ ద్వారా బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు దుబ్బ రాజగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అంజాగౌడ్, లింగం, రాజాగౌడ్, బాలరాజు, శంకర్, పర్షగౌడ్, యాదగిరి ఉన్నారు.

వెంకటాపూర్‌లో..

వెంకటాపూర్(కె)లో అక్కల నర్సింహులు గుండెపోటుతో బుధవారం మృతి చెందాడు. మృతుడి అంత్యక్రియలకు లేబర్ యూనియన్ సభ్యులు రూ.5 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

చిన్నశంకరంపేటలో మత్తు పదార్థాలతో అనార్థాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై లక్ష్మణ్

వెల్దుర్తిలో మత్తు పదార్థాలతో జరిగే నష్టాన్ని వివరిస్తున్న వెల్దుర్తి పోలీసులు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 19: గంజాయి డైజోఫాం వంటి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని ఏఎస్సై లక్ష్మణ్ సూచించారు. బుధవారం చిన్నశంకరంపేటలో ఆయన మత్తుపదార్థాల వాడకంతో వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించారు.

వెల్దుర్తి మండలంలో..

వెల్దుర్తి, ఫిబ్రవరి 19: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. వెల్దుర్తి బస్టాండ్ చౌరస్తాలో సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లు, ప్రజలకు అవగాహన కల్పించారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

పెద్దశంకరంపేటలో..

మెదక్ పట్టణంలో ర్యాలీ

వెల్దుర్తిలో శివాజీ విగ్రహానికి నివాళి

నిజాంపేట, ఫిబ్రవరి 19: నిజాంపేటలోని నూతన బస్టాప్ వద్ద వీహెచ్‌పీ భజరంగ్‌దళ్ సభ్యుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి19: ఛత్రపతి శివాజీ జయంతిని పెద్దశంకరంపేటలో బజ్‌రంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ శివాజీ యూత్, యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పేట రామాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై పాతబస్టాండ్, గాంధీ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు.

కాషాయ జెండాలతో ర్యాలీల నిర్వహణ

వెల్దుర్తి, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ జయంతిని వెల్దుర్తి, మాసాయిపేట మండలాలల్లో హిందూ సంఘాలు, యువకులు ఘనంగా నిర్వహించారు. మాసాయిపేటలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామ చావిడి వద్ద శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెల్దుర్తిలో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వీధులతో పాటు పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్, ఫిబ్రవరి 19: చిట్కుల్, చండూర్, చిలిపిచెడ్, ఫైజాబాద్ ఆయా గ్రామాల్లో బుధవారం ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ఆయా గ్రామ యువకులు శివాజీ మహరాజ్ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామాల్లో ప్రధాన వీధుల్లో బైక్‌లపై ర్యాలీ నిర్వహించారు.

రామాయంపేటలో..

రామాయంపేట, ఫిబ్రవరి 19: రామాయంపేటని శివాజీ జయంతి ఘనంగా నిర్వహించారు.శివాజీ జయంతి సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్, బజరంగ్‌దళ్, విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో మెదక్ చౌరస్తాలో ఉన్న శివాజీ విగ్రహానికి స్థానిక యూత్ నాయకులు వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి సుప్రభాత రావు, నిజాంపేట జడ్పీటీసీ పంజ విజయ్‌కుమార్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, దంతెపల్లి గ్రామంలో శివాజీ విగ్రహానికి గ్రామస్తులు శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

మెదక్ పట్టణంలో బైక్ ర్యాలీ

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతిని పురస్కరించుకుని మెదక్ పట్టణంలో శివాజీ సైన్యం ఆధ్వర్యంలో ప్రధాన రోడ్ల మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్ నాయకులు కార్యకర్తలు ర్యాలీ లో పాల్గొన్నారు. రాందాస్ చౌరస్తాలోని శివాజీ విగ్రహానికి పుష్పాంజలి సమర్పించారు.

చిన్నశంకరంపేటలో

చిన్నశంకరంపేట,ఫిబ్రవరి19: చిన్నశంకరంపేటతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఒకరి పెన్షన్.. మరొకరికి..

బ్యాంకు అధికారుల నిర్వాకంతో వృద్ధురాలికి ఇబ్బందులు

బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బాధితురాలు పెంటమ్మ

వెల్దుర్తి, ఫిబ్రవరి 19: బ్యాంకు అధికారుల తప్పిదంతో ఒకరి పెన్షన్ మరొకరికి ఇచ్చిన ఘటన మాసాయిపేట కెనరా బ్యాంకులో చోటుచేసుకున్నది. బాధితురాలు శేషని పెంటమ్మ అనారోగ్యంతో బాధపడుతుండడంతో బ్యాంకుకు వెళ్లి పెన్షన్ తీసుకోలేదు. దీంతో ఆమె ఖాతాలో ఆరు నెలల పింఛన్ జమ అయ్యింది. అదే గ్రామానికి చెందిన మరో వృద్ధురాలికి పెంటమ్మకు చెందిన ఆరు నెలల పెన్షన్‌ను బ్యాంకు అధికారులు పంపిణీ చేశారు. పెంటమ్మ నాలుగు రోజుల నుంచి పెన్షన్ కోసం బ్యాంకు చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు. బుధవారం బ్యాంకు ఎదుట కూర్చొని నిరసన వ్యక్తం చేసింది. బ్యాంకుకు వచ్చే వారికి తన గోడు వెల్లబోసుకున్నది. ఈ విషయమై బ్యాంకు మేనేజర్ నవీన్‌రెడ్డిని వివరణ కోరగా పూర్తి స్థాయి విచారణ చేసి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని, పెంటమ్మకు న్యాయం చేస్తామని తెలిపారు.

మెదక్‌కు మూల్యాంకనం కేంద్రం మంజూరు

ఇంటర్ నోడల్ అధికారి మాధవిని సన్మానిస్తున్న సురేశ్‌బాబు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 19: జిల్లా కేంద్రానికి ఇంటర్మీడియట్ మూల్యాంకన కేంద్రాన్ని మంజూరు చేస్తూ బోర్డు ఆఫ్ ఇంటర్ కార్యదర్శి కృష్ణాదిత్య బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్ మూల్యాంకణ కేంద్రం మెదక్ రావడంపై ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేశ్‌బాబు, జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్ హర్షం వ్యక్తం చేశారు.

వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న అధికారులు

కౌడిపల్లి, ఫిబ్రవరి 19: క్షేత్రస్థాయిలో డీలర్లు రైతుకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన, పురుగు మందులు, ఎరువులు అందిస్తూ సరైన మోతాదులో వాడేలా అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ అన్నారు. బుధవారం మండలంలోని తునికి కేవీకేలో జాతీయ విస్తరణ యాజమాన్య, మెదక్ శాఖ ఆత్మ సౌజన్యంతో 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న డీలర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ చీడపీడల ఉధృతిని గమనిస్తూ మందులు వాడేటట్లు సూచనలివ్వాలన్నారు. కేవీకే శాస్త్రవేత్త సంభాజీ నల్కర్ మాట్లాడుతూ డీలర్లు వీటితో పాటు నేల సంరక్షణలో ఉపయోగపడే జీవ సంబంధ ఎరువులు, పురుగు మందులు వాడేలా అవగాహణ కల్పించాలన్నారు కార్యక్రమంలో కౌడిపల్లి ఏడీఏ, ఏవో స్వప్న, కో ఆర్డినేటర్లు అమరేశ్, నరేంద్ర, కేవీకే కీటక శాస్త్రవేత్త రవికుమార్ పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి: డీఈవో

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ రాధాకిషన్

శివ్వంపేట, ఫిబ్రవరి 19: విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని డీఈవో రాధాకిషన్ తెలిపారు. బుధవారం మండలంలోని చండి, దొంతి, కొంతాన్‌పల్లి, శివ్వంపేట ప్రభుత్వ పాఠశాలలను ఎంఈవో బుచ్యానాయక్‌తో కలసి పరిశీలించారు. వారి వెంట సీఆర్‌పీ రవీందర్, టీచర్లు ఉన్నారు.

రెండో రోజూ రిలే నిరాహార దీక్ష

నర్సాపూర్, ఫిబ్రవరి 19: ప్యారానగర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డును రద్దు చేయాలని కోరుతూ చేస్తున్న జేఏసీ రిలే నిరాహార దీక్ష బుధవారం రెండో రోజు కొనసాగింది. ఈ దీక్షకు గుమ్మడిదల మండలం నల్లవల్లికి చెందిన మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ డంపింగ్‌యార్డును రద్దు చేయాలని విశేష స్పందన వస్తున్నదన్నారు. డంపింగ్‌యార్డు ఏర్పాటుతో కాలుష్యం పెరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజేందర్, దావూద్, ఆంజనేయులుగౌడ్, సాగర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PASSPORT LOST
I, ADI PRAVEEN, S/o. Adi Anjaneyulu, R/o. H.No. 4-25, Manthri Kunta Village, Madharam Gram Panchayat and Post, Jinnaram Mandal, Sangareddy Dist., Telangana State, have Lost Passport bearing No: P7517000 on 01-02-2022, while travelling from Madharam Road to Bollaram on My Bike. Anybody found, please Contact: 9951750909

CHANGE OF NAME
★ I, MOHD GHOUSE MOHIUDDIN, R/o. 8-1-144, Sherpura, Subhash Road, Siddipet Urban Mandal, Siddipet Town & Dist., have Changed My Name from MOHAMMED GHOUSE MOHIUDDIN to MOHD GHOUSE MOHIUDDIN for all purpose.
NT-Venkat

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.